కర్నూలు | నంద్యాల
వార్త
14 జనవరి, 2024 ఆదివారం పేజీలు 4

# ఘనంగా శ్రీ సుయమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం,జనవరి 13,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ సుయమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు.సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ,మంగళ హారతి తదితర పూజలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు.ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు పీఠాధిపతి తప్త ముద్రధారణ చేసి,తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు.తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ఈ పూజల్లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండితకేసరి రాజా ఎస్.గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు



**పండుగలను ఆనందంగా జరుపుకోవాలనిన మంత్రులు, జిల్లా కలెక్టర్**

**కర్నూలు, జనవరి 13, ప్రభాతవార్త :** జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకో వాలని, జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను వారు తెలిపారు.

# టిడిపిలో చేరిన ఆరోరా నగర్ వాసులు



తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీజీ భరత్

**కర్నూలు న్యూసిటీ, జనవరి 13, ప్రభుతవార్త** నగరం లోని ఆరోరా నగర్‌కు చెందిన పలు కుటుంబాలు తెలు గుదేశం పార్టీలో చేరాయి. శనివారం మౌర్యఇన్‌లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. టీజీ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో కర్నూల్లో టీజీ భరత్ గెలుపుకోసం కష్టపడతామని వీరు తెలిపారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిస్తే ప్రజలందరికి మేలు జరుగుతుందన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అంది, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారందరు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. టిడిపి నేత బాలు అధ్వర్యంలో వీరయ్య, ఓబులేసు, రాము, హరి, అంజనేయులు, మల్లి, రక్షిత్, రోషి, పవన్, రా జు, ప్రదీప్‌లు పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నేత సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం

- త్వరలో కర్నూలులో ముస్లింమైనార్టీల గర్జన
- అన్యాక్రాంతమైన ఆస్తుల పరిరక్షణకు చర్యలు
- చట్టసభల్లో ముస్లిం మైనార్టీలకు సముచితస్థానం కల్పించాలి
- ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి
- ఎస్ఎండి ఫౌండేషన్ వ్యవస్థపకులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా



**కర్నూలుకలెక్టరేట్,జనవరి13,ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం త్వరలోనే కర్నూలు నగరంలో స్థానిక ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ముస్లిం మైనార్టీల గర్జన నిర్వహిస్తున్నట్లు ఎస్ఎండి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా తెలిపారు.శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల హక్కులకు భంగం కలుగుతుందని హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేసే ప్రత్యేక కమిటీని త్వరలో నియమిస్తున్నట్లు తెలిపారు.అలాగే అన్యాక్రాంతమవుతున్న ముస్లిం మైనార్టీల ఆస్తుల పరిరక్షణకు పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని,చట్టసభల్లో ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం కల్పించాలని,ముస్లిం మైనార్టీలకు పార్టీలు టిక్కెట్లు కేటాయించాలని,ముస్లిం మైనార్టీలకు ఏ పార్టీ అయితే టిక్కెట్లు కేటాయిస్తుందో వారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు షేక్ మహబూబ్ బాషా తెలిపారు

కర్నూలు జిల్లాలో సుమారు 25వేల ఎకరాలు ముస్లిం మైనార్టీ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని,బడుగు,బలహీన వర్గాల ముస్లిం మైనార్టీలకు ఎలాంటి స్థలం లేకుండా దీనావస్థలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ముస్లిం మైనార్టీల గర్జన నిర్వహించి తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ రోషన్ ఆలీ మాట్లాడుతూ ముఖ్యంగా మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎటువంటి నిధులు ఖర్చు చేయడంలేదని బడుగు,బలహీన వర్గాల్లో ముస్లిం మైనార్టీ నాయకులు అత్యంత దయనీయ స్థితిలో జీవిస్తున్నారని వీరి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలని,ముస్లిం మైనార్టీ పిల్లలకు ఫీజు రీఎంబర్స్‌మెంట్,ఉర్దూ అరబిక్ స్కూళ్ల ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం రూ.400కోట్లు రా ష్ట్రానికి విడుదల చేసిందని ఆ నిధులను ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఉపయోగించలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైమండ్ అస్లాం బాషా,మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ బాషా మరియు పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటి ఆలయానికి రూ.2.60లక్షల ఆదాయం



**బేతంచెర్ల,జనవరి13,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి,శ్రీ మహాలక్ష్మిసమేత ఆలయానికి రూ.2,60,290ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్ల వివిధ సేవా టిక్కెట్లకు,లడ్డూ ప్రసాదాలకు,లీజులు,అద్దెలు,విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.ఇందులో పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన వై.రంగయ్య ఆలయ అభివృద్ధి కోసం రూ.50వేలు స్వామివారికి సమర్పించినట్లు వారు తెలిపారు.



**సంక్రాంతి అంటేనే రైతుల పండుగ...** తమ చేతికి పంటలు వచ్చాయనే ఆనందంతో రైతులు ఈ పండుగని ఉత్సవంలా జరుపుకుంటారు. ఈ పండుగ వచ్చిందంటే చాలు.. సిటీలన్నీ చిన్నబోతాయి.. చిన్నా పెద్దా అందరూ కూడా బస్సు, రైలు.. ఇలా తమకి ఎలా వీలైతే అలా పల్లె బాట పయనమవుతారు. ఇక ఇక్కడ మొదలు ఓ నాలుగైదు రోజులు సిటీలన్నీ ఖాళీ అయిపోతే.. పట్నాలేమో పంట పొలాలు, పందేలు ఒక్కటేంటి అన్నింటా మేమే అన్నట్లుగా మురిసిపోతాయి. అసలు సంక్రాంతికి ఇంత క్రేజ్ ఎందుకు అంటే.. ఆ విశేషాలే తెలుసుకుందాం.. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్నే మకర సంక్రమణం అంటారు. ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సంక్రాతిని మూడు రోజులు జరుపు కుంటారు. అందులో మొదటి రోజు భోగి. రెండొవ రోజు మకర సంక్రాంతి, మూడోవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాల్లో మాత్రం నాల్గవ రోజును ముక్కనుమగా కూడా జరుపుకుంటారు. 'నేడు భోగి..'

నంద్యాల ప్రభాతవార్త ప్రతినిధి

# పల్లెగూటికి.. పండుగొచ్చింది..!

• వివరాలు 2లో

## రూ.61 లక్షలతో అభివృద్ధి పనులు

-మోసపూరిత మాటలు నమ్మొద్దు

-మరోసారి అవకాశం ఇవ్వండి -ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, జనవరి 13, ప్రభుతవార్తః** నంద్యాల పట్టణంలోని 13,14 వార్డుల్లో రూ.80 లక్షల వ్యయంతో సిసిరోడ్లు, డ్రైనేజి పనులను శనివారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాతో కలిసి డ్రైనేజి, రోడ్ల పనులను ప్రారంభించారు. మరో రూ.45 లక్షలతో డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి పనులు వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నంద్యాల అభివృద్ధి అడుగడుగునా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రతిరోజు ఏదోక వార్డులో అభివృద్ధిపనులు, శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం సొంత స్థలంలో డ్రైనేజి ఏర్పాటుకు స్థలం అందించిన శివనాగిరెడ్డి ఉదారతకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. మాటలు చెప్పేవారిని నమ్ముతారాల లేదా పనులు చేసిన వారిని నమ్ముతారా ప్రజలు ఒకసారి అలోచించుకోవాల్సిన సమయం అసన్నమైందని ఎమ్మెల్యే కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు అలోచించి నిర్ణయం తీసుకోవాలని మోసపుమాటలు చెప్పెనాయకులను నమ్మొద్దని తెలిపారు. తాము ప్రజలకు ఇచ్చిన హామిలు అంచలంచలుగా తూచతప్పకుండా నేరవేర్చామన్నారు. మంచిచేసిన వైయస్ఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని తెలిపారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గప్రజలకు సేవలు అందించేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్సీ, చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ విమలమ్మ, కాల్వ సరస్వతి, వార్డు ఇంచార్జీ సోమశేఖర్‌రెడ్డి, నాగరాజు, ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మున్సిపల్ వైస్ చైర మ్‌న్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రామసుబ్బయ్య, ప్రసాదయ్య, టివై శివయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టరు చక్రవర్తి, సత్యమయ్య, గెలివి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగివున్న లారీనీ ఢీకొట్టిన ఆర్టీసి బస్సు

-డ్రైవర్ మృతి, 22 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు





**కర్నూలు అర్బన్, జనవరి 13, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా ఉలిందకొండ జాతీయ రహదారిపై అగివున్న లారీని ఆర్టీసి బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఆర్టీసి బస్సు డ్రైవర్ రామాంజనేయులు (35) మృతిచెందగా 22 మంది గాయాలపాలయ్యారు. కళ్యాణదుర్గం డిపోకు చెందిన ఆర్టీసి బస్సు సాయంత్రం 7 గంటల నుండి కళ్యాణదుర్గం నుంచి శ్రీశైలం బయలుదేరింది. కర్నూలు మీదుగా వెళ్లాల్సి వుంది సుమారు అర్థరాత్రి 12.30 గంటల నుండి 1 గంట మధ్యలో ఉలిందకొండ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. బస్సులో సుమారు 56 మంది ప్రయాణికులు ఉన్నట్లు వీరిలో 22 మందికి గాయాలు అయినట్లు మరికొంత మంది తీవ్రంగా గాయపడినట్లు పేర్కొంటున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న సువర్ణ, అరుణ, మానస, లాస్యశ్రీ, హార్ష, షేక్షా,సోమశేఖర్ గాయపడిన వారిలో ఉన్నారు. వీరితో పాటు మరి కొంతమంది గాయాపాలయినట్లు తెలిపారు. ఆసుపత్రి కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు వర్ణనాతీతంగా మారాయి. అయితే గాయపడిన వారికి ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఉలిందకొండ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్ల కళ్యాణానికి ఆహ్వానిస్తూ పార్వేట ఉత్సవం

**బనగానపల్లె,జనవరి13,ప్రభాతవార్త:** మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల దంపతులు మకర సంక్రాంతి పర్వదినాన ఉత్సవమూర్తుల రూపంలో యాగంటి క్షేత్రం నుండి పాతపాడు,మీరాపురం,సాధుకొట్టం,మాదాసుపల్లె,యాగంటిపల్లె గ్రామాల ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతి ఏటా పార్వేట పేరిట ఆయా గ్రామాలకు వెళ్లడం శతబ్ధాలుగా సాంప్రదాయంగా వస్తుంది.అలాగే ఐదు గ్రామాల గ్రామస్థులు కూడా శ్రీ ఉమామహేశ్వరిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ ఆదిదంపతుల రాకను గ్రామోత్సవం పేరిట అత్యంత వైభవంగా వేడుకగా జరుపుకుంటారు.మకర సంక్రాంతి రోజు వేకువజామున గర్భగుడిలో స్వయంభుగా విగ్రహ రూపంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయంలోని ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు.



2లో

## బాబు పాత గ్యారెంటీలకే అడ్రస్ లేదు

- ష్యూరిటీల పేరుతో మీ ముందుకు వస్తున్నారు
- మరోమారు నమ్మి మోసపోవద్దు - ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన



2లో

**బేతంచెర్ల,జనవరి13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పాత గ్యారెంటీలకే అడ్రస్‌లేదని మరోమారు మోసం చేసేందుకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ మీ ముందుకు వస్తున్నారని వారి మాటలను నమ్మి మోసపోవద్దండని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి హితవు పలికారు.శనివారం బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఆయుష్మాన్‌భవ నిధులు రూ.80లక్షలతో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

## భార్యతో పోట్లాడి ఆత్మహత్య చేసుకున్న యువకుడు..

:-భార్య బంధువులే చేసారని మృతుడి బంధువుల ఆవేదన..

:-మూగలదొడ్డి గ్రామంలో విషాదం..



**కోసిగి, జనవరి 13, ప్రభాతవార్త :** కట్టుకున్న భార్యతో పోట్లాడి మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని కురువ ముత్తన్న(32) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోసిగి మండల పరిధిలోని మూగలదొడ్డి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది..అయితే మృతుడు ముత్తన్న ఆత్మహత్యకు భార్య బందువులే కారణమని మృతుడి అక్క, చెల్లెల్లు శివలింగమ్మ, ఈరమ్మ, జలాలమ్మలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు..కోసిగి మండల పరిధిలోని మూగలదొడ్డి గ్రామానికి చెందిన కురువ ముత్తన్న అర్లబండ గ్రామానికి చెందిన కురువ లక్ష్మితో గత పది సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు.. అప్పటి నుండి భార్య తనతో సరిగా ఉండడం లేదని, ఎప్పుడు తన పుట్టింటికి వెళ్లి నెలల తరబడి భర్త వద్దకు రాకుండా ఉండడంతో ఇది సహించని ముత్తన్న తాగుడుకు బానిస అయ్యాడు.. అయితే ఎలాగో భార్యను తన వద్దకు తీసుకుకొచ్చినప్పుడు కొన్ని రోజుల పాటు ఇంట్లోనే ఉంటూనే చెప్పపెట్టకుండా పుట్టింటికి వెళ్లేదని గ్రామస్తులు వివరిస్తున్నారు.. కాగా తన భార్యతో రోజు పోట్లాడుతుంటే భార్యకు సంబందించిన బంధువులు ముత్తన్నకు భయం పెట్టాలని గ్రామ పోలీసులకు చెప్పారు..

2లో

## నకిలీ అర్‌టిఏ అధికారుల ముఠా అరెస్టు



**ఆళ్లగడ్డ, జనవరి 13, ప్రభుతవార్తః** ఆళ్లగడ్డలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారులమని వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్న ముగ్గురిని అరెస్టుచేసి కారు, నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య తెలిపారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్ అవరణలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతకుంట సమీపంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద ఆర్టీఏ శాఖ అధికారులమని ఆళ్లగడ్డకు చెందిన విల్సన్ కుమార్, దూదేకుల ఉశేనయ్య, చిన్న వెంకటేశ్వర్లు వాహనదారుల నుండి డబ్బులు వసూలు చేస్తుండగా ఖచ్చితమైన సమాచారంతో ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్‌బాబు అధ్వర్యంలో ఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బందితో వారిని అరెస్టుచేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి టాటాజెస్టి కారు. రూ.2200 నగదు, సెఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై డబ్బుల కోసం అధికారులమని మోసం చేస్తున్నట్లు విచారణలో వెల్లడయిందని వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈకేసులో ప్రతిభ కనబరిచిన హెడ్‌కానిస్టేబుల్ ఉశేని, కానిస్టేబుల్ ఉదయ్ మునిశ్వర్, హోంగార్డులు ప్రసాద్, ఓబులేసు, రుద్రుడులను డిఎస్పీ అభినందించారు. ఈసమావేశంలో పట్టణ సిఐ రమేష్‌బాబు, టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బంది జయతీర్థ, కోటేశ్వర్‌రావు, సుబ్బరాయయుడు, పట్టాబిలు పాల్గొన్నారు.

# బాబు పాత గ్యారెంటీలకే అడ్రస్ లేదు

**(మొదటి పేజీ తరువాయి)** అనంతరం జగనన్న సంపూర్ణ భూహక్కు పత్రాలను,పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలను,ప్రభుత్వ భూముల పంపిణీ పట్టాలను లబ్దిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నాయకులకు తమ పార్టీ పరిశ్రమ వంటిదంటూ 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పే పెద్ద మనిషి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని ఒక్క రూపాయి చేయలేదని అలాగే నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వలేదని ఇలా ప్రతిఒక్క వర్గాన్ని మోసం చేసి నాడు ఇచ్చిన గ్యారెంటీలకే అడ్రస్‌లేదు మరోమారు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ మీ ముందుకు వచ్చి మోసం చేసేందుకు ప్రయత్ని స్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. అమ్మఒడి,పెన్షన్ల పెంపు,చేయూతతోపాటు అన్ని హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు.గత పాలన ప్రస్తుత పాలన ఏమిటో వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు.తమ కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. ముందుగా గ్రామ సమీపంలోని మరకట నాగలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,తహసీల్దార్ నరే ంద్రనాథ్‌రెడ్డి ,కమిషనర్ రమేష్‌బాబు,డాక్టర్ గాయత్రి,వైసీపీ నాయకులు బాబుల్‌రెడ్డి,ముర్తుజావలి,ఖాజా ఉసేన్,గూని నాగరాజు, మధుశేఖర్,మధు,పలువురు అధికారులు, నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## బనగానపల్లెలో సంక్రాంతి ముగ్గుల సంబరాలు

**- మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**



**బనగానపల్లె,జనవరి13,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు ఆయన సతీమణి కాటసాని జయమ్మ మహిళలకు ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు.బనగానపల్లె పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ ఆవరణంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఎమె ్మల్యే దివంగత కుమారుడు కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ వారి కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.పాఠశాల మైదానంలో సంక్రాంతి కుటీరం ఏర్పాటు,భోగి మంటల ముందు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజన వసతిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు ఏర్పాటు చేశారు.ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి రేణుక,రెండవ బహుమతి భారతి,మూడవ బహుమతి ఇంద్రావతి,నాల్గవ బహుమంతి అంజమ్మ,ఐదవ బహుమతి నీరజాలు గెలుపొందారు.వారికి వరుసగా డబుల్ డోర్ ఫ్రిజ్,సింగిల్‌డోర్ ఫ్రిజ్,ఎల్ఈడీ టీవీ,వాషింగ్‌మెషిన్,రైస్ కుక్కర్లను బహుమతులుగా కాటసాని జయమ్మ అందజేశారు.

## ఆదర్శాన్ని కాంక్షించిన శ్రీరాముడే మానవాళికి ఆదర్శం



**వెలుగోడు,జనవరి 13,ప్రభాతవార్త:** సఖల సుఖభోగాలతో తుల తూగవలసిన స్థితిలో ఉన్నప్పటికీ పితవాక్య పరిపాలనకై అధిక్యాన్ని కాదని ఆదర్శాన్ని పాటించిన శ్రీరామచంద్రుడు సమస్త మానవాళికి నాడు నేడు ఎల్లప్పుడు ఆదర్శమని తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్.మల్లు వెంకటరెడ్డి తెలిపారు. శనివారం తిరుమల తిరుపతి దేవస్థానములు కర్నూలు శాఖ అధ్వర్యంలో నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలో వేల్పనూరు గ్రామంలో వెలసిన శ్రీ అంకాలమ్మ పరమేశ్వరీ దేవస్థానం నందు మంగళవారం ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కతికి కకార్యక్రమాలు శనివారం ముగింపు సంధర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహమించారు. అనంతరం జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు మాట్లాడుతు యుగాలు, తరాలు మారిన సమాజ ఆధర్శాలకు శ్రీమద్రామాయణం ప్రతీకగా నిలుస్తుందన్నారు.మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఎన్.వేంకటేశ్వర్లు చేఇన ప్రవచనాలు స్తానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మప్రచార మండలి సభ్యులు రామలింగేశ్వరరెడ్డి, అర్చకులు సురేంద్రశర్మ, నానిశర్మ, గుండం శేఖర్‌రెడ్డి, పోతం నారాయణరెడ్డి, తువ్వా రఘునాథ్‌రెడ్డి, కాతా రమణారెడ్డి,నూతక భాస్కర్‌రెడ్డి, లక్ష్మికాంతారెడ్డి, రెడ్డిగారి రామలింగేశ్వరరెడ్డి, బన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి,భజనమండలి శుద్దల మల్లయ్య, నీలి వేంకటేశ్వర్లు, తిరుపాలురెడ్డి, పల్లె వెంకట్రామిరెడ్డి,, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పల్లెగూటికి పండుగొచ్చింది

**(మొదటి పేజీ తరువాయి)**

భోగి : ఈ మూడు రోజుల్లో మొదటి రోజున భోగి మంటలు వేస్తారు. ఇళ్ళలోని పాతవస్తువులను తీసి వాటిని భోగి మంటల్లో వేస్తారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు కూడా ఇంటి ముందు రంగులతో ముగ్గులు వేసి మురిసిపోతారు మహిళలు. భోగి రోజున చిన్న పిల్లలకి భోగి పళ్ళు పోస్తారు. దీంతో వారిపై ఉన్న దిష్టి మొత్తం పోవడమే కాకుండా.. సాక్షాత్తూ ఆ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు చిన్నారులపై ఉంటాయని నమ్ముతారు. దాంతో పాటు పిల్లలు స్నానం చేసే నీటిలో రేగు పండ్లు వేస్తారు. ఇలా చేయడం వల్ల రేగిపళ్ళలోని ఆయుర్వేదిక్ లక్షణాలు చలికాలంలో వచ్చే చర్మ వ్యాధులను దూరం చేస్తుందని చెబుతారు.

సంక్రాంతి : ఇక సంక్రాంతి పండుగ రోజున పొంగలి పిండి వంటలతో పితృదేవతల, దేవుళ్ళ పూజలు చేస్తారు. ఈ చనిపోయిన వారికి వండి వడ్డిస్తారు కాబట్టి.. రోజున పెద్దల పండుగ అని కూడా అంటారు. కొంతమంది ఈ రోజున బొమ్మల కొలువు కూడా ఏర్పాటు చేస్తారు.

కనుమ : కనుమ రోజున శివునికి ఇష్టమైన నందిని పూజించడం ఆచారం. గో పూజలు చేసి మాంసప్రియులు ఆనందంగా జరుపుకుంటారు.

## ముచ్చుమర్రి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.జయశేఖర్



**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :** నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని ముచ్చుమర్రి పిఎస్‌లో ఎస్ఐగా ఆర్.జయశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్నా ఎస్ఐ పి.నాగార్జున బ్రాహ్మణ కొట్కూరు పిఎస్‌కు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఓబులేసు అలూరు పిఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఆదోని త్రీటౌన్ పిఎస్‌లో పనిచేసిన ఎస్ఐ ఆర్. జయశేఖర్ ముచ్చుమర్రి పిఎస్‌కు బదిలీ కావడంతో ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు.

## మారుతినగర్‌లో పైపులైన్ కోసం రోడ్డు ధ్వంసం చేపట్టని పనులు



**నందికొట్కూరు,జనవరి 13,ప్రభాతవార్త:** కొన్ని నెలల క్రితం మారుతినగర్‌లో లక్షలు పోసి అధికారులు ఇ.సి.రోడ్లు వేయడంతో కాలనీవాసులు సంతోషపడ్డారు. అయితే ఇటీవలే పైపులైన్ కోసం అధికారులు రోడ్డు మధ్యలో ధ్వంసం చేసి వదిలిపెట్టారు. ఉన్నదే కొద్దిపాటి రోడ్డు అందులో పైపులు వేయాలని కాంట్రాక్టర్లు గుంతలు తీయించి పనులు చేపట్టక పోవడంతో కాలనీవాసుల భాధలు వర్ణణాతీతం. కాలనీలో ఒక వైపు కంకర, మరో వైపు వాహానాలు నడిచి వెళ్ళేందుకు కూడ ఇబ్బందిగా ఉందని, రాత్రులందు కిందపడి గాయాలపాలు అవుతున్నారని కాలనీవాసులు తెలిపారు. పైపు లైన్లు ఎందుకు నిలిపి వేశారని అధికారులను ప్రశ్నించిన బదులు ఇవ్వడంలేదని స్తానికులు వాపోయారు. కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్ల కళ్యాణానికి ఆహ్వానిస్తూ పార్వేట ఉత్సవం

**(మొదటి పేజీ తరువాయి) :** అనంతరం ఆలయం వెలుపల ప్రత్యేకంగా సిద్దం చేసిన పూలపల్లకిలో కొలువు ఉంచుతారు.ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్ శర్మ,సత్యనారాయణశర్మ,చిరంజీవి శర్మ,రాఘవేంద్ర శర్మ,ప్రవీణ్‌శర్మ,కిషోర్ శర్మలు స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజల అనంతరం పార్వేటలో భాగంగా పల్లకిని పాతపాడు,మీరాపురం,యాగంటిపల్లె, మాదాసుపల్లె,సాధుకొట్టం,జోలాపురం గ్రామాల ప్రజలు, భక్తులు మంగళవాయిద్యాలతో ఎర్రమలకొండపర్వతసానుల మధ్య వెలసిన ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను కిందికి తీసుకువచ్చి కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలోని పాతపాడు వరకు తీసుకువచ్చి అక్కడ వేదిక పై ప్రజల సందర్శనార్థం ఉంచుతారు.పాతపాడులో స్వామివారు కొలువుదీరాక మధ్యాహ్నం తరువాత మీరాపురం గ్రామస్థులు స్వామివారి పల్లకిని తమ గ్రామానికి తొలుకుని వెళ్తారు.మీరాపురంలో అదే రోజు రాత్రి గ్రామోత్సవం అనంతరం యాగంటిపల్లె గ్రామానికి చేరుకుంటారు.అక్కడ భక్తుల దర్శనం అనంతరం సాధుకొట్టం,మాదాసుపల్లె గ్రామాల్లో కొలువుదీరి తిరిగి రెండవ రోజు తెల్లవారుజామున పాతపాడు గ్రామానికి చేరుకుంటారు.అక్కడ ప్రజల దర్శనం తరువాత స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి మళ్లీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో రెండు రోజుల పార్వేట కార్యక్రమం ముగుస్తుంది.ప్రతి ఏటా ఈ సాంప్రదాయాన్ని ఐదు గ్రామాల ప్రజలు తూచ తప్పకుండా పాటిస్తూ కొండదిగి తమ కోసం వచ్చే స్వామివారి పార్వేట ఉత్సవాన్ని ఒక పండులాగా జరుపుకుంటారు.

## భార్యతో పోట్లాడి ఆత్మహత్య చేసుకున్న యువకుడు..

**(మొదటి పేజీ తరువాయి) :** ఈ నేపథ్యంలో ఒకసారి ముత్తన్నను పోలీసులు హెచ్చరించి భార్యతో సక్రమంగా కాపురం చేయాలని సూచించారు.. కానీ అతడిలో మార్పు రాలేకపోయే సరికి మరోసారి గట్టిగా మందలించాలని భార్య తరుపున బంధువులు పోలీసులకు చెప్పారు.. దీంతో శుక్రవారం ముత్తన్నను స్టేషన్‌కు తీసుకొచ్చి హెచ్చరించి రాత్రి పంపివేసారని, దీనిని మనసులో ఉంచుకుని రాత్రి వేళ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.. అయితే ముత్తన్న మృతికి భార్యతో పాటు ఆమె తరుపున బంధువులే కారణమని, తన తమ్ముడు ఆత్మహత్య చేసుకునేంత వాడు కాదని, భార్య సంబందికులే ఇలా చేసి ఉంటారని మృతుడి అక్క చెల్లెళ్లు శివలింగమ్మ, ఈరమ్మ, జలాలమ్మలు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతిదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు..

## కబడ్డీ పోటీలు

**ఆస్పరి,జనవరి 13,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 14,15,16వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,రాము,రవీంద్ర,వీరేంద్రలు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10,016,రెండో బహుమతి రూ.5116లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. ఎంట్రీఫీజు రూ.400లు చెల్లించి తమజట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని 8008138112,7337591608,9640091720,7671059087లను సంప్రదించాలన్నారు.

## సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**పెద్దకడుబూరు రూరల్,జనవరి 13,ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు జాఫర్ పటేల్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కారుమంచి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తెస్తానన్న నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్షావలి,రాజు,సలీం,దాదాబాయ్,శివరాజు,వీరేష్, సుందర్ రాజు,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రణాళికలు



**ఆస్పరి,జనవరి 13,ప్రభాతవార్త :** మండంలోని వివిధ గ్రామాల్లో నేరాల నియంత్రణకు పకడ్బందీగా ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు. శనివారం మండల పరిధిలోని కారుమంచి,కైరుప్పుల,తంగరడోన గ్రామాల్లో సిఐ పోలీస్ బందోబస్తుతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆటో డ్రైవర్లకు,భార్యభర్తల గొడవలు,భూ తగాదాలు తదితర వాటిపై అవగాహన కల్పించామన్నారు. భూమి విషయంలో సరిహద్దు తగాదాలతో పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని కావున చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించి తప్పనిసరిగా హెల్మెట్,సీటుబెల్టు ధరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించడం నేర్చుకోవాలన్నారు. బాల్య వివాహాల పట్ల ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ అధికారులు అప్రమత్తం చేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండ దూరంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో కొత్తవ్యక్తులు కనబడితే తగిన సమాచారం ఇవ్వాలన్నారు. మండలంలోని ఉన్న రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెను పట్టించుకోని జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి

**- డోన్ నియోజకవర్గ జనసేన నాయకుడు చల్లా మద్దిలేటిస్వామి**



**బేతంచెర్ల,జనవరి13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ముప్పై సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని డోన్ నియోజకవర్గ జనసేన నాయకుడు చల్లా మద్దిలేటిస్వామి,జిల్లా కార్యనిర్వాహణ కమిటీ సభ్యుడు వట్టినేల నాగరాజు,మండల నాయకుడు మద్దయ్య నాయుడు,నవీణ్ కుమార్,మధులు అన్నారు.శనివారం స్థానిక పాతబస్టాండ్ నందు సమ్మె చేపట్టిన అంగన్‌వాడీ వర్కర్ల శిబిరానికి వెళ్లి వారి మద్దతును తెలియజేశారు.మొండి వైఖరిగా వ్యవహరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి 2024లో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.రాబోయే జనసేన,టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే తమ పార్టీ నాయకులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.వారితోపాటు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు షేబారాణి,మండల అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## దేవనకొండలో ఇంటింటా శ్రీరామ అక్షింతలు



**దేవనకొండ,జనవరి 13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో అయోధ్య శ్రీరాముని అక్షింతలను శనివారం ఇంటింటా పంపిణీ చేస్తున్నట్లు హిందూ ధర్మ ప్రచారకులు కె ఉచ్చీరప్ప,రఘునాథ్‌లు తెలిపారు. ఈ యొక్క అక్షతలను ఈ నెల 22వ తేదీన అయోధ్యలో బాలరాముని ప్రాణ:ప్రతిష్ట చేసిన అనంతరం ప్రతిఒక్క హిందువు తమ స్థానికంగా ఉన్న దేవాలయమునకు వెళ్లి అక్షింతలు దేవునికి సమర్పించి దేవునికి నమస్కరించాలని కోరారు. అలాగే ఆ రోజు సాయంత్రం ప్రతి హిందువు తన ఇంట్లో దేవుని ముందు రెండు దీపాలను ఇంటి తలవాకిలి గడప ముందు రెండు దీపాలను,తులసి కట్టపై ఒక దీపాన్ని వెలిగించాలని తెలిపారు. శ్రీరాముని కుటుంబం ప్రతి హిందువు ఉమ్మడి కుటుంబానికి ఆదర్శమన్నారు. ఆవిధంగానే మన హిందువులు ఉండాలని ప్రతి హిందూ కుటుంబ వ్యవస్థకు శ్రీరాముడు ఆదర్శప్రాయుడని చెప్పారు. నేడు హిందూ వ్యవస్థ ప్రపంచానికి మార్గదిశానిర్ధేశం చేస్తుందని ఆ వ్యవస్థనే ప్రపంచ దేశాలు కూడా అనుసరిస్తున్నారన్నారు. ప్రతి భారతీయుడు నూతన చైతన్యంతో ముందడుగు వేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన చెప్పారు. శ్రీరాముడిని దర్శించి దేవునికి అక్షింతలు సమర్పించాలన్నారు.

# భోగి సంబరం..పతంగుల అంబరం..

**- ఎంత భోగమైన(ధనమున్నా) మంటల్లో బూడిద కావాల్సిందే.. - నేడు భోగి పండుగ..**



**కోసిగి, జనవరి 13, ప్రభాతవార్త :** "సంక్రాంతి తెచ్చేది సూర్యుడే అయినా..సూర్యుడికి నచ్చేది మాత్రం భోగి పండుగే.. ఉదయాన్నే వేసే భోగి మంటల్లో.. సాయంత్రం పోసే భోగి పళ్లల్లో సూర్య ఛాయలు దర్శనమిస్తాయి.. కాబట్టే పిల్లల్ని భోగి మంటల దగ్గర కూర్చోబెడతారు.. సూర్యుని రంగు, రూపం, పేరు ఉన్న భోగి పండ్లను పిల్లల తలపై పోస్తారు.. ఇవాళ భోగి మంటలు వేయడానికి కుదిరినా, కుదరకున్నా భోగి పండ్లను పోయడం మాత్రం మరువకండి..సంక్రాంతి రైతు పండుగ అయితే భోగి ఆటపాటల పండుగ.. కొత్త సమయం.. కొత్త పంట.. చలి రోజులు తరిమే నులి వెచ్చదనాన్ని తెచ్చే పండగే భోగి.. ప్రియ భక్తురాలైన గోదాదేవిని సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే వచ్చి వరించి ఆమెకు భోగభాగ్యాలు ప్రసాదించిన రోజు కాబట్టి భోగిగా పేరొచ్చిందని పెద్దలు నమ్ముతారు."..

**భోగం కలిగిందే భోగి :** భోగమంటే ఆనందాన్ని అనుభవించడమని అర్థం.. భూమి తాను సంతృప్తిగా ధాన్యాన్ని ఇచ్చాననే ఆనందాన్ని అనుభవిస్తూ, వృషభం తన శ్రమకి ఫలితం లభించిందని సంతోషపడే రోజు..ముఖ్యంగా ధాన్యాన్ని ఇబ్బడి ముబ్బడిగా గాదెలకు చేర్చగలిగాననే సంతోషంతో యజమాని గాదెలన్నీ నిండాయనే ఆనందాన్ని అనుభవిస్తూ, పిచ్చుకలు కంకుల నిండా ఉన్న ధాన్యాన్ని తినగలుగుతాన్నామనే తృప్తితో ఇలా పశు, పక్షి, మానవ జీవరాశులన్నీ భోగంతో గడుపుకునే పండుగే భోగి.. నిజమైన భోగం ఎప్పుడంటే ఆకాశ వర్షం భూమికి చేరి పంట చేతికొచ్చినప్పుడే..పూర్వ కాలంలో తల్లులందరూ తమ పిల్లల్ని నిద్రలేపి వాళ్ల తలపై మాడును నువ్వుల నూనెతో అద్దుతూ ఆశీర్వచనాలని హృదయపూర్వకంగా చేసి, ఎక్కడా ఏ రక్తనాళంలోనూ రక్తప్రసరణ మందంగా ఉండకుండా ఉండేలా బలంగా శరీరాన్ని మర్ధించి నలుగు పెట్టి, కుంకుడు రసంతో రుద్ది, అభ్యంగ స్నానాన్ని చేయించి వాళ్లకి సుఖనిద్ర కలిగేలా చేస్తారు.. స్వేద రంధ్రాలన్నీ తెరుచుకున్న కారణంగా శరీరానికి ఆనందానుభవం కల్గిస్తుంది ఈ పర్వదినం.. అందుకే ఇది భోగి, ఆరోగ్యపరమైన అంతర్యం ఇది..

**భోగి మంటలు-శాస్త్రీయత :** సాధారణంగా అందరు చెప్పేది ఇది చలికాలం కనుక వెచ్చదనం కోసం మంటలు వేస్తారని.. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు..ఆరోగ్యం కోసం కూడా.. ధనుర్మాసం నెలంతా ఇంటి ముందు పెట్టిన గెబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు.. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు.. దేశి ఆవుపేడ పిడకలను కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మక్రిములు నశిస్తాయి.. ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది.. దాన్ని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిదని వేద పండితులు సెలవిస్తున్నారు..ఈ వాయివు ఔషధంగా పనిచేస్తుంది.. భోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రావి, మామిడి, మేడి మొదలైన ఔషద చెట్ల బెరడులను వేస్తారు.. అవి కాలడానికి ఆవు నెయ్యిని జోడిస్తారు.. అగ్నిహోత్రంలో వేయబడిన ప్రతి పది గ్రాముల దేశి ఆవు నెయ్యి నుంచి ఒక టన్ను ప్రాణవాయువు విడుదల అవుతుందని, ఈ ఔషద మూలికలు ఆవునెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదలయ్యే గాలి అతి శక్తివంతమైందని తెలుపుతున్నారు.. మన శరీరంలోని 72వేల నాడులలోకి ఈ వాయివు ప్రవేశించి శరీరాన్ని శుభ్రపరుస్తుందని ప్రముఖ వైదులు తెలియజేస్తున్నారు..

**భోగి పళ్లు :** భోగి రోజున భోగి పళ్లు పేరుతో రేగి పళ్లను పిల్లల మీద పోస్తారు.. రేగి చెట్టుకు బదరీ వృక్షం అనే సంస్కృత నామం.. రేగి చెట్లు, రాగి పండ్లు శ్రీమన్నారాయణ స్వామి ప్రతి రూపం.. ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన ఫలం.. సూర్యుని రూపం, రంగు పేరు కలిగిన రేగుపళ్లతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు.. వాటిని తలపై పోయడం వలన శ్రీ లక్ష్మినారాయణ స్వామి అనుగ్రహం పిల్లలపై ఉంటుందని అభిప్రాయం.. ముఖ్యంగా పిల్లలకు దిష్టి తొలగిపోయి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని పెద్దల విశ్వాసం..ఈ భోగి పండ్లను పోసి బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లలు జ్ఞానవంతులు అవుతారు.. రేగుపండ్లు సూర్యకిరణాలలో ప్రాణశక్తిని అధికంగా గ్రహించి నిల్వ ఉంచుకుంటాయి..కనుక వీటిని తలమీద పోయడంతో వీటిలోని విద్యుచ్ఛక్తి, శరీరంపై, ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపించి మంచి ఫలితాలు ఇస్తాయని నిపుణులు అంటున్నారు..అందువల్లనే పిల్లలకి భోగి పండ్లు పోసి ఆశీర్వాదిస్తారు.. మన ప్రతి సంప్రదాయాల వెనుక అనేక అర్థాలు, అంతర్థాలు, రహాస్యాలు ఉంటాయంటారు..అవి తెలియపోయినంత మాత్రం చేత ఆచార, సంప్రదాయాలను మూఢనమ్మకాలు అనుకోవడం మూర్ఖత్వం.. వాటి విలువలను తెలుసుకుని చేసుకుంటే అవి మనకి మార్గదర్శకులవుతాయని అర్చకులు, పురోహితులు అభిప్రాయపడుతున్నారు..

**భోగి సంబరం అంతా ఇంతా కాదు :** భోగి పండుగ అనే పదానికి తొలినాడు అనే అర్థం ఉంది.. భోగిరోజున ఇంటి ముందుర మంట వేస్తే ఇంటిలో ఉండే దారిద్ర్య దేవతను తరిమినట్లేనని హిందువుల విశ్వాసం.. ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగిమంటలు.. భోగి పండుగనాడు సంక్రాంతి సంబరం అంతా ఇంతా కాదు.. తెల్లవారుఝామున భోగి మంటలు వేయటం, సాయంత్రం భోగి పండ్లు పోయించుకోవంతో పిల్లలు హుషారుగా కనిపిస్తారు.. పంటల కుప్పలు నూర్పిడి అవగానే మిగిలిన పదార్థాలను మంటగా వేయటం వలన పుష్యమాస లక్షణమైన చలి తగ్గి వాతావరణం కొంచెం వేడెక్కుతుంది.. భోగిరోజు సాయంత్రం పిల్లలకు పోసే భోగి పళ్లు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి దివ్యమైన ఆశీస్సులు.. భోగి పళ్లలో చేమంతి, బంతి పూరేకులు, అక్షింతలు, చిల్లర నాణేలు, పాలకాయలు కలిపి పిల్లల తలపై పోస్తారు.. భోగం అంటే సుఖం.. పూర్వం ఈ రోజున శ్రీరంగనాథాస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దీని సాంకేతంగా భోగి పండుగ ఆచరణలోకి వచ్చిందని పండితులు చెబుతున్నారు..

**గాలిపటాలు-పతంగులు :** వాతమంటే గాలి పరివర్తన దిశకి సంకేతకం.. పటమంటే వస్త్రం.. ఒకప్పటి రోజుల్లో వస్త్రంతో చేసిన గాలి పటాలను ఎగురవేస్తూ ఉండేవారు.. ఆ సూర్య భగవానుడికి ఆహ్వానాన్ని అక్కడికి వెళ్లి పిలవలేం కాబట్టి ఇక్కడి నుంచి గాలిపటాలను ఎగురవేసి స్వాగతించడంలో ఓ ఆనందానుభవాన్ని పొందడం భోగి,. మరో విశేషమేమిటంటే ఉత్తరాయాణం రాబోతున్న రోజున గాలి వేగం ఎంతెత్తో ఉందో,, గాలి ఏ దిశగా వీస్తోందో.. దానిలో తేమ ఎంత శాతముందో దాన్ని బట్టి రాబోయే కాలంలో పంట దిగుబడికి కావాల్సిన వర్షపాతాన్ని రైతులు లెక్కించేవారు..ఆ కారణంగా వాళ్లకి రాబోయే పంట సమాచారాన్ని తెలుసుకోగలిగామనే ఆనందానుభవం భోగి అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు..

**భోగి రోజు ప్రత్యేక రంగవల్లులు :** మహిళలు, యువతులు పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు.. కానీ భోగి రోజు వేసే ముగ్గు ఒక ప్రత్యేకత.. ముగ్గువేసే వారికి ఇష్టం కూడిన మరింత కష్టం.. సాధారణంగా ముగ్గు వేసే చోటనే భోగి మంటలు వేస్తారు.. భోగి మంటల వలన చాలా కసువు తయారవుతుంది.. ఆ కసువు అంతా పారబోసి కడిగి ముగ్గువేయడం కొంచెం కష్టంతో కూడుకొన్నప్పటికి ఇష్టమైన పనులు కాబట్టి చాల ఆనందంగా ముగ్గులను వేస్తారు.. రోజు వేసే ముగ్గుల కన్నా భోగి రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లిక వేస్తారు..

## మంత్రాలయం సిఐగా ఎరిషావలి



**మంత్రాలయం,జనవరి13,ప్రభాతవార్త:** మంత్రాలయం నూతన సిఐగా ఎరిషావలి శనివారం బాధ్యతలు చేపట్టారు.గత ంలో మంత్రా లయం సిఐగా ఉన్నకుంచాల శ్రీనివాసులు దేవనకొండకు బదిలీకాగా కోసిగి సిఐగా విధులు నిర్వహించిన ఎరిషావలి మంత్రా లయం స్టేషన్‌కు బదిలీ అయ్యారు. నూతన సిఐగాబాధ్యతలు స్వీకరించిన ఎరిషావలికి ఎస్ఐ వేణుగోపాల్‌రాజు బోకే అందించి స్వాగతం పలికారు.ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా సేవలు అందిస్తామని సిఐ పేరొ ్కన్నారు.

## జగన్ తెచ్చిన దుర్మార్గమైన జీఓలను బోగి మంటల్లో తగలబెట్టండి



**కర్నూలు న్యూసిటి , జనవరి 13, ప్రభుతవార్త:** వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి జగన్ తెచ్చిన జీఓలను బోగిమంటల్లో తగలబెట్టాలని కరూ ్నలు పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయుడు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర ్భంగా ఆయన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ జిల్లా ప్రజలు రానున్న రోజుల్లో సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో శాంతియుత సంతోషకరమైన జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని అకాంక్షిస్తు జగన్ పాలనపై స్పందించారు. 2019 తరువాత రాష్ట్రంలో జగన్ సైకోపాలనతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు అన్నివిధాలుగా నష్టపోయారని ఏ సమాజికి వర్గం కూడ సంతోషంగా గడపలేదని సామాన్య ప్రజలపై పన్నులు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విఫరితంగా పెంచిన బస్సు చార్జీలు వంటి వాటితో అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతుగా నిలిచి వారిని గెలిపించుకొని స్వర్ణయుగానికి స్వాగతం పలికేందుకు ప్రజలంతా సంకల్పించుకోవాలని పిలుపునిచ్చారు. నూతన సంవత ్సర, సంక్రాంతి క్యాలెండర్ విడుదల: తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ ట్రస్ట్ రూపొందించినటువంటి 2024 సంక్రాంతి క్యాలెండర్‌ను టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు శనివారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు కోడుమూరు టిడిపి ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు నరసింహులు యాదవ్, నంద్యాల నాగేంద్ర, బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపాల్‌బాబు,పిజి రాంపుల్లయ్యయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బుర్రా ఈశ్వరయ్య, మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి,సుభాష్‌చంద్రబోష్‌లు పాల్గొన్నారు.

## ప్రజల చైతన్యం ద్వారానే సీమ సమస్యల పరిష్కారం



**నందికొట్కూరు,జనవరి 13,ప్రభాతవార్త:** ప్రజల చైతన్యం ద్వారానే సీమ సమస్యలు పరిష్కారం అవుతాయని, పాలకుల నిర్లక్ష్యం వలనే దశాబ్దాలుగా రాయలసీమ ప్రాంతం వివక్షతకు గురి అవుతున్నదని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. శనివారం స్తానిక జైకిసాన్ పార్కులో రాయలసీమ నీటి ప్రాజెక్టులు -భవిషత్ కార్యాచరణ అనే అంశంపై బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా విరసం భాధ్యులు పాణి, రాయలసీమ విద్యావంతుల వేదిక కో-కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రత్నంఏసేపు మాట్లాడుతు దశాబ్దాల తరబడి రాయలసీమ అన్యాయానికి మోసానికి గురి అవుతున్నదని, అధికారంలోకి వచ్చిన అన్ని పార్టీలు రాయలసీమకు ద్రోహం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతోందని అన్ని ప్రభుత్వాలు రాయలసీమ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఫలితంగా రాయలసీమలో కరువు, వలసలు,అధిక మవుతున్నాయని అన్నారు. నందికొట్కూరు ప్రాంతం నుండే అన్ని ప్రాజెక్టులకు నీరు వెళుతున్న ఈ ప్రాంతంలోని పోలాలకు సాగునీరు లేదని, ఎన్నో త్యాగాలు చేసిన ఈ ప్రాంతా యువతకు ఉపాధి లేదని, తక్షణమే రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులైన గుంద్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలను పూర్తి చేయాలని, నీటి కేటాయింపులు ఉన్న ఆర్.డి.యస్. కుడి కాలువ వేదవతి ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టాలని పిలుపు నిచ్చారు. సీమ ప్రజలు ఈ ప్రాంత నీటి ప్రాజెక్టుల పట్ల అవగాహన పెంచుకోవాలని, తమ తమప్రజా ప్రతినిధులను సీమ సమస్యలపై నిలదీసి ప్రశ్నించాలని, ఈ సమస్యలను రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీలు మ్యానిఫెస్టోలో చేర్చేలా ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం నీటి అవగాహనే రాయలసీమకు రక్ష అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సదస్సులో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రమేష్, వి.రఘురాంమూర్తి,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్, రైతు సమైఖ్యా కార్యదర్శి వై.నరసింహ్ములు, సమాచార హాక్కు ప్రచార ఐక్య వేదిక నాయకులు జయరాం, శోభారాణి, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో అంగన్వాడీలు ఉరివేసుకుని నిరసన



**పగిడ్యాల, జనవరి 13,ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట 33రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందిం చకపోవడంతో శనివారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి అధ్వర్యంలో అంగన్వాడీలు ఉరివేసుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా భాస్కరెడ్డి ,అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు కుర్షిద్‌బీ మాట్లాడుతూ న్యాయమైన సమస్యలమీద చర్చిద్దాం రండి అనీ అంగన్వాడీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలిపించడం జరిగిందన్నారు. నాలుగు దఫాలు చర్చలకు పిలిపించి ఏవిదమైన చర్చలు జరిగాయో ఇప్పుడుకూడా అదేవిధంగా చర్చలు జరుపుతున్నారు తప్పా ఒక్క అడుగుకూడా ప్రభుత్వం అంగ్వాడీల సమస్యల పరిష్కరించేందుకు చిత్త శుద్ధిలేదనీ తేటతెల్లమవుతుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసవేతనం రూ. 26000లు ఇవ్వాలనీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ నిరవదిక సమ్మె చేస్తున్నా సిఎం జగనో ్మహన్‌రెడ్డి స్పందించలేదన్నారు. ఇప్పటికైనా చర్చలు జరిపి వాళ్లసమ్మె విరమింపజేయాలనీ వారి డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉదృతం చెస్తామనీ వారు హెచ్చరించారు. నాగమణి, పద్మావతమ్మ, నారాయణమ్మ, ప్రభావతమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



**చాగలమర్రి,జనవరి13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని తెలుగుదేశం పార్టీనాయకుడు రమ ణారెడ్డి తెలిపారు.శనివారం మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే నిరుద్యోగులకు,రైతులకు,పేద,బడుగు,బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన ముఖ్యమంత్రిగా రావాల్సి న అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ప్రజలు మరోమారు భూమా అఖిలప్రియను ఎమ్మెల్యేగా ఆదరించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అయ్యేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లీం సమావేశానికి తరలివెళ్ళిన ముస్లీం సోదరులు



**ప్యాపిలి జనవరి13(ప్రభాతవార్త):** డోన్ పట్టణంలోని శ్రీసాయి పంక్షన్ హాల్‌లో జరిగిన టిడిపి ముస్లీం మైనార్టీల ఆత్మీయ సమావేశానికి శనివారం ప్యాపిలి నుండి ముస్లీం సోదరులు భారీగా తరలివెళ్లారు. టిడిపి మైనార్టీ సెల్ నాయకులు ఖాజా పీర్, ఎస్‌కె.వలి ఆధ్వర్యంలో వాహానాలలో ముస్లీంలు డోన్ పట్టణానికి వెళ్ళి ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లీం సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేయడంతో పాటు ముస్లీం అభివృద్ధికి కృషి చేసిన టిడిపిని రానున్న ఎన్నికలలో ముస్లీం సోదరులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు నజీర్, తాజుద్దీన్, మహబూబ్‌బాష తదితరులు పాల్గోన్నారు.

## పోలీసుల అండదండలతో రాష్ట్రంలో రాక్షసపాలన..

:- ఓటమి భయంతోనే దాడులు,దౌర్జన్యాలు

:- భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి ఆర్‌కె యాదవ్



**తుగ్గలి,జనవరి 13,ప్రభాతవార్త :** పుంగనూరులో ధర్మ పోరాట సభను అడ్డుకునే సందర్భంలో శుక్రవారం భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ మీద పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరు,కార్యకర్తలపై దాడికి పూనుకోవటంలాంటి సంఘటనలను చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా..అన్న సందేహం కలుగుతుందని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి ఆర్ కౌలుట్ల యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని నిప్పులు చెరిగారు. నిజాయితీగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకుని పుంగనూరులో ధర్మ పోరాట సభను కొంతమంది అధికార పార్టీకి చెందిన నేతలు పోలీసులను అడ్డుపెట్టుకుని తమ నాయకునిపై ప్రవర్తించిన తీరు చూస్తుంటే భారత రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేకుండా అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతల చేత గురయ్యారు. అలాంటి వారిపై తమ ప్రతాపం చూపాలి కానీ శాంతియుతంగా నిర్వహించతలపెట్టిన ధర్మపోరాట సభను అడ్డుకోవడమే కాకుండ క్రమశిక్షణ కలిగిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్‌పై పోలీసులు ప్రవర్తించిన తీరు చాలా భాదాకరమన్నారు. అంతేకాకుండ ధర్మపోరాట సభలో పాల్గొనేందుకు వచ్చిన కార్యకర్తలను నానా దుర్భాషలాడుతూ ఈడ్చుకెళ్లి చెప్పుతో కొట్టడం,బలవంతంగా జీపులోకి ఎక్కించుకుని స్టేషన్‌కి తీసుకెళ్లి అక్రమ కేసులను బనాయించడం సిగ్గుచేటన్నారు. తమ పార్టీ కార్యకర్తలను చెప్పుతో కొట్టిన పోలీసు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిసివై పార్టీ నిర్వహించి తలపెట్టాలని సభను అడ్డుకోవడం చూస్తుంటే పుంగనూరులోని పాలకులకు ఓటమి భయం వెంటాడుతోందన్నారు. అధికార మదంతో తమ పార్టీ నాయకులు,కార్యకర్తలపై దాడులు,దౌర్జన్యాలు చేస్తున్నారని ఇలా చేస్తే ఊరుకోమని ఘాటుగా హెచ్చరించారు.

## ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**హొళగుంద,జనవరి 13,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదరి ్శ రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. శనివారం హొళగుందలోని ఈబిసి కాలనీ నందు వార్డు మెంబర్లు అబ్దుల్ రెహమాన్,సుభాన్‌ల ఆద్వర్యంలో డ్రైనేజీలలో పూడిక తీసి,పైప్‌లైన్ లీకేజీ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుండి ఈబిసి కాలనీ ఫస్ట్‌లైన్‌లో పైప్‌లైన్ లీకేజీ ఉండడం వలన నీరు వదిలినప్పుడల్లా రోడ్డు మొత్తం బురదమయంగా మారడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ఇది గమనించిన వార్డు మెంబర్లు వెంటనే పైప్‌లైన్ మరమత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## దేవనకొండ సిఐగా కె శ్రీనివాసులు




**దేవనకొండ,జనవరి 13,ప్రభాతవార్త :** దేవనకొండ పోలీస్‌స్టేషన్ అప్‌గ్రేడ్ కావడంతో సిఐగా కె శ్రీనివాసులు శనివారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలైన పేకాట,మట్కా,గుట్కా,కర్ణాటక మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచి అరికడతామన్నారు. గ్రామాల్లో ఎవ్వరు కూడా అల్లర్లు సృష్టించకుండ ప్రశాంతమైన జీవితం గడపాలన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



**ఆలూరు,జనవరి 13,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం అంగన్‌వాడీలు చేస్తున్న 33వ రోజు సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ ఎంఎల్‌ఏలకు రూ.లక్షలు వేతనాలు,టిఏ, డిఏ,అలవెన్స్‌లు,పెన్షన్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులున్నాయి కానీ చాలీచాలని వేతనాలతో నిత్యావసర ధరలు, కరెంట్,బస్సు,కూరగాయల ధరలు పెరిగి అప్పులతో నెట్టుకొస్తున్న అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనలు పెంచడానికి డబ్బులు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పాదయాత్ర సం దర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగు తున్నామే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5ల క్షలు,పెన్షన్ 50శాతం ఇవ్వాలని,మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలలో మార్పులు చేయాలని,వర్కర్లకు,హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని,ప్రభుత్వం సరఫరా చేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణలో ఉండే వస్తువులు నాణ్యతమైనవి పంపించి లబ్దిదారులకు న్యాయం చేయాలని,వంటగ్యాస్,కూరగాయలు ఇతర అనేక ఖర్చులు తమ జీతం నుండే పెడుతున్నారని తమకు ప్రభుత్వమే వంటగ్యాస్ సరఫరా చేయాలని,ఫేస్ యాప్ రద్దు చేసి అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా పెట్టాలని,తమకు రావాల్సి న టిఏ,డిఏ బిల్లులు చెల్లించాలని,ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇవేవీ పరిష్కరించకుండ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జనఔషద కేంద్రం ప్రారంభం



**సిబెళగల్,జనవరి13,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని మండల వ్యవసాయ పరిపతి సంఘం కాంప్లెక్స్‌లోని ప్రధాన మంత్రి జనఔషద కేం ద్రాన్ని కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు ఎస్.వి.విజయ మనోహరి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఉద్దేశించి తక్కువ ధరలకే రైతులకు,ప్రజలకు మందులను అందిస్తున్నట్లు,ఈ కేంద్రంలో లభ్యమయ్యే మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సిబెళగల్ మండల వ్యవసాయ సహకార బ్యాంకు డైరెక్టర్ కొండాపురం గోపాల్‌రెడ్డి,సీఈవో రామాంజనేయులు,సహకార బ్యాంకు మేనేజర్ రవికుమర్‌రెడ్డి,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



**పెద్దకడుబూరు రూరల్,జనవరి 13,ప్రభాతవార్త**

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు జాఫర్ పటేల్ అధ్యక్షతన ఏఐవైఎఫ్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కారుమంచి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తెస్తానన్న నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులుగా మహ్మద్ హుస్సే న్,మండల కార్యదర్శిగా దస్తగిరి,కోశాధికారిగా గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్షావలి,రాజు,సలీం,దాదాబాయ్,శివరాజు,వీరేష్, సుందర్ రాజు,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు సంక్రాంతి అభినందనలు

– మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్



**ఆత్మకూరు జనవరి13,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు బోగి పురష్కరించుకోనం సంక్రాంతి పండుగతో ప్రతి ఇంటి ముందు ముగ్గులతో, గొబ్బెమ్మలతో కళకళాడుతూ సంక్రాంతి కాంతుల పండుగ పురష్కరించుకునే ప్రజలకు ప్రత్యేక అభినందనలు ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్‌లు తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలకు అన్ని విదాలుగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నవరత్న సంక్షేమ పథకాలు అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డికి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి ప్రత్యేక సంక్రాంతి పండుగ పర్వదిన సందర్బంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోబిలాషులకు, కౌన్సిలర్లుకు, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ జాతీయకార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**కర్నూలు విద్య, జనవరి 13, ప్రభుతవార్త:** ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్‌టిఎఫ్) జాతీయ కార ్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అన్సా రీ తెలిపారు. శుక్ర, శనివారాల్లో నగరంలో బిఏయస్ ఫంక్షన్‌హాల్‌లో ఏఐఎస్‌టిఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు నిర్వహించగా రెండవరోజు జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రసిడెంట్‌గా ఇంద్రశేఖర్ మిశ్రా (బిహార్),వర్కింగ్ ప్రసిడెంట్‌గా కత్తి నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్సీ, జనరల్ సెక్రెటరీగా సదానంద గౌడ్ (తెలంగాణ),వర్కింగ్ జనరల్ సెక్రెటరీగా అన్సా రీ (మహారాష్ట్ర), కోశాధికారిగా జోసెఫ్ సుధీర్‌బాబు (ఏపీ),ఉపాధ్యక్షులుగా టి సుబ్రమణ్యం (తమిళనాడు),శుభోద్ దత్తు (పశ్చిమబెంగాల్), గంగారం (రాజస్థాన్),వీరే ంద్రచౌహన్ (హిమాచల్ ప్రదేశ్), సురేంద్రకుమార్ (పంజాబ్),కార్యదర్శులుగా అబ్దు ల్ రజాక్ (యూపి)అష్రఫ్ షేక్ (జమ్ముకాశ్మీర్)మనోశర్వాజ్ (హర్యాన)లు ఎన్నికయ్యారు. మూడు సంవత ్సరాలు పాటు ఆ పదవుల్లో కొనసాగుతారు.ఏఐఎస్‌టిఎఫ్ జాతీయ కార్యవర్గంలో తెలుగు రాష్ట్రాల నుండి ముగ్గురు ప్రతినిధులు ఎన్నికవడం పట్ల ఎస్టీయు ఎపీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, హెచ్ తిమ్మన్న, గాజుల నాగేశ్వర్‌రావు, ఆర్థిక కార్యదర్శి ఎంవిఎస్ఎన్ ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు యస్ గోకారి, అజామ్‌బేగ్, టికే జనార్ధన్, మౌలాలి, నాగరాజు, దేవ, ప్రసన్నరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిఒక్కరికి కేంద్రం అందించే సంక్షేమ పథకాలు అందించాలి



**హొళగుంద,జనవరి 13,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందించాలన్నదే భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు ఏఈఎన్ ప్రసాద్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా శనివారం మండల పరిధిలోని నెరణికి,నెరణికి తాండ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రవేశపెడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలను దేశంలో ఉన్న ప్రతి పేదవాడికి అందాలన్నదే తమ ధ్యేయమన్నారు. అలాగే కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ డిఎం వెంకటరాముడు,నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద, మండల సెక్రటరీ విజయ్,మండల యువ మోర్చ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, యువమోర్చ ప్రధాన కార్యదరి చిన్న,జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి రామలింగ,నెరణికి తాండలో మండల ఎస్‌టి మోర్చ అధ్యక్షులు రాజేష్ నాయక్,ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని ఉరితాళ్లతో నిరసన



**ఆస్పరి,జనవరి 13,ప్రభాతవార్త :** అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి న్యాయం చేయాలని అంగన్‌వాడీలు శనివారం గొంతుకు ఉరితాళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఆస్పరిలో అంగన్‌వాడీలకు తక్షణమే వేతనాలు పెంచాలని చేస్తున్న నిరవధిక సమ్మె 33వరోజుకు చేరుకుంది. ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ప్రమీళమ్మ,జ్యోతిల అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ,మండల కార్యదర్శి రామాంజనేయులు,రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామిలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఎస్మా చట్టాన్ని ఉపయోగించి విధుల్లోకి చేరాలని అంగన్‌వాడీ టీచర్స్‌ను హెల్పర్ల ఇంటి వద్దకి విఆర్‌ఓలు,సచివాలయ ఉద్యోగులు,తలారులు దౌర్జన్యంగా,బలవంతంగా నోటీసులు తీసుకోవాలని బెదిరింపులకు పాల్పడడం సరైందికాదన్నారు. నోటీసులు తీసుకుని ఉద్యోగాల్లోకి చేరాలని లేకపోతే మీ అంతు చూస్తామని మహిళలని కూడా చూడకుండ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అంగన్‌వాడీలు కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. తక్షణమే బెదిరింపులకు పాల్పడుతున్న విఆర్‌ఓలను సచివాలయ ఉద్యోగులు,తలారులను ఉన్నతాధికారులు అదుపు చేయాలని లేకపోతే అంగన్‌వాడీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. నోటీసులు ఇవ్వడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి,మురళీ,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు విశ్వకుమారి,సరోజమ్మ, నాగమణి,చాయాదేవి,రాణి,బేగం,లత తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు పరిశీలన



**చాగలమర్రి,జనవరి13,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో జీజీఎంఎస్ రూ.15లక్షల నిధులతో నిర్మాణంలో ఉన్న సూపర్ డ్రైనేజీ పనులను డీఈ మురళీధర్‌రావు,ఏఈ జగ్గయ్యలు పరిశీలించారు.ఈ సందర్భంగా ముత్యాలపాడు నీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్ మాట్లాడుతూ ముత్యాలపాడు గ్రామంలో జీజీఎంఎస్ రూ.15లక్షలతో సూపర్‌డ్రైనేజీ అలాగే ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మరో రూ.15లక్షలతో ముత్యాలపాడు,చక్రవర్తులపల్లె,తండా గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు చేపట్టినట్లు తెలిపారు.వీటిని త్వరలోనే పూర్తిచేసి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

